# విద్యార్థులు పఠనాశక్తిని పెంపొందించుకోవాలి

**సత్తుపల్లి, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త):**

గ్రంథాలయాలు విద్యార్థులకు మంచి వేదికగా ఉపయోగపడతాయని, గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు పుస్తక పఠనా శక్తిని పెంపొందించుకొని భవిష్యత్‌ను తీర్చి దిద్దుకోవడానికి ఉపయోగపడ తాయని శాఖా గ్రంథాలయ అధికారి ఎస్. మల్లికార్జునరావు అన్నారు. జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు మంగళవారం క్షేత్ర సందర్శన లో భాగంగా సత్తుపల్లిలో గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని వినియోగించుకోవడం పట్ల అవగాహన పెంచుకోవాలని. గ్రంథాలయంలో వివిధ ప్రాచీన గ్రంథాలను ఆంగ్లం, తెలుగు, సాహిత్య భాషా గ్రంథాలను,నిఘంటువులను, పద కోశాలు,రిఫరెన్స్ పుస్తకాలు, మాగ్జైన్‌లు, వార్తా పత్రికలు, ఎన్ సైక్లో పీడియా గ్రంథాలు, ఉన్నత చదువులకు సంబంధించి ప్రయివేటు పరీక్ష పుస్తకాలు, ఉద్యోగ సాధనకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలను ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు చూపించి వాటి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. తెలుగు అధ్యాపకులు ఎ. కిరణ్ కుమార్; కె. రామారావు, ఆంగ్ల అధ్యాపకులు డి. బంగారి, ఎం. రాంబాబు, వారి వారి సబ్జెక్టులకు సంబంధించిన తెలుగు.



ఆంగ్లం భాషాల రిఫరెన్స్ గ్రంథాలను పరిచయం చేసి విద్యార్థుల యొక్క అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. గ్రంథాలయ క్షేత్ర సందర్శన పట్ల కళాశాల ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు అభినందనలు తెలిపారు.


NATIONAL CADET
Aids Day Rally